తెలంగాణ గళం వినిపిస్తా..

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి
- రికార్డు స్థాయి మెజార్టీ ఇస్తాం..
- పటాన్‌చెరులో బలమైన శక్తిగా బీఆర్ఎస్
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, మే 3 : ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపిస్తానని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు పట్టణం లోని జీఎమ్మార్ కన్వెన్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి ఎంపీ అభ్యర్థి వెంకట్రా మిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యకర్తలే బీఆర్ఎస్ బలమని అన్నారు. ఐఏ ఎస్ అధికారిగా తాను అందరికీ సుపరిచుతు డినన్నారు. 25ఏండ్లలో ఐదుగురు సీఎంల మెప్పు పొందానన్నారు. నా పనితీరు నచ్చి చాలా మంది సీఎంలు తనకు రాష్ట్రంలో కీలక బాధ్యతలు ఇచ్చారని గుర్తు చేశారు. విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలను మెరుగుపరు స్తానని చెప్పారు. ఎంపీగా తనను గెలిపిస్తే ఐదేండ్లు మీ సేవలో ఉంటానన్నారు. ఉమ్మడి మెదక్ గడ్డ రుణం తీర్చుకునేందుకు కుటుంబ ఆస్తి నుంచి వందకోట్లు తీసుకొని ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నానని తెలిపారు. వాటితో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల బలం తనకుం దన్నారు. ఎమ్మెల్యేలు ఇస్తున్న ధైర్యంతో గెలు పుఖాయం అన్నారు. కలెక్టర్‌గా పనిచేసిన నాకు రాజకీయాల్లో పెద్ద అనుభవం లేకున్నా సమాజానికి ఏదైనా మంచి చేయగలను అన్న నమ్మకమే ముందుకు తీసుకెళ్తున్నదన్నారు.

రికార్డు స్థాయి మెజార్టీ ఖాయం : పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి భారీ మెజార్టీ ఖాయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే అన్నారు. 50 వేల మెజార్టీ ఇస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. పటాన్‌చెరు నియో జకవర్గంలో బలమైన శక్తిగా బీఆర్ఎస్ ఉంద న్నారు. బీఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు నియోజ కవర్గంలో రూ. 9 వేల కోట్ల అభివృద్ధి పనులు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లో పనులు మందగించాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి చారి త్రాత్మకం అన్నారు. సమర్థుడు, పరిపాలనద క్షుడు, ఉమ్మడి మెదక్ జిల్లాపై సమగ్ర అవగా హన కల్గిన వెంకట్రామిరెడ్డి విజయం సాధిస్తే పార్లమెంట్‌లో తెలంగాణ వాదం వినిపిస్తార న్నారు. సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే సత్య నారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభా కర్, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, కార్పొ రేటర్ మెట్టు కుమార్‌యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్పనగేశ్‌యాదవ్, జడ్పీటీసీలు సుప్ర జావెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్లు లలిత సోమిరెడ్డి, రోజా బాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, ఎంపీపీలు ఈర్ల దేవానంద్, గడీల కుమార్‌గౌడ్, మెరాజ్‌ఖాన్, వెంకటేశంగౌడ్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరియాదవ్, గూడెం యాద మ్మ, అంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హాజరైన బూత్ కమిటీ సభ్యులు

మెదక్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం..

ఓల్డ్ ఆర్సీపురంలో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మహిళా నేతలు

రామచంద్రాపురం,మే 3 : మెదక్ గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని ఎమ్మె ల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ, కార్పొరేటర్ పుష్పానగేశ్, తెల్లా పూర్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సతీమణి ప్రణీతరెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్సీపురం డివిజన్ లోని ఓల్డ్ ఆర్సీపురంలో బీఆర్ఎస్ మహిళా నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు గుప్పిం చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమ లులో పూర్తిగా విఫలం చెందిందన్నారు. నాయకులు బూరుగడ్డ నగేశ్, ఆదర్శ్ రెడ్డి, కుమార్ గౌడ్, అంజయ్య, పరమేశ్, ఐలేశ్, రాజు, శ్రీను, గఫర్, భాస్కర్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నిజాంపేట : మాల్కం చెల్కతాండలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నిజాంపేట్/నాగల్‌గిద్ద/ మనూర్,మే 3 : ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజా సంక్షేమం కోసమే భారాస పాటు పడు తుందని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నా రు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో భాగంగా శుక్రవారం దామర చెరువు, ఖానాపూర్, కొత్తపల్లి, బాల్కం చెల్కతాండ, కమలాపూర్ లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో వచ్చిన ఐదునెలల్లోనే ప్రజాధారణ కోల్పోయిందని విమర్శించారు. కల్వేర్ జడ్పీటీసీ నరసింహారెడ్డి, రైతు సమన్వ య సమితి అధ్యక్షుడు దుర్గారెడ్డి, ఎంపీటీసీ కిషన్‌నాయక్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

బుడ్డాయిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వట్‌పల్లి, మే 4 : కాంగ్రెస్ పార్టీ అబద్ధాల హామీలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెక్కిందని బీఆర్ఎస్ మండల నాయ కులు వీరారెడ్డి, సదానందం అన్నారు. మండల పరిధిలోని బుడ్డాయిపల్లిలో శుక్ర వారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయ కులు పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్‌లో మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ శ్రేణులు ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ నాయ కుడు లక్ష్మణ్‌రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

–బొల్లారం, మే 4

గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలి

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

అందోల్, మే 3 : మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాం తికిరణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అందోల్ పరిధిలోని కన్సాన్‌పల్లి, కిచ్చన్నపల్లి, కన్సాన్‌పల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలు ప్రజలకు వివరించాలన్నారు. ఎన్ని కల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని సరిగా నేరవేర్చ లేరని, 5 నెలల్లోనే పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ లకు బుద్ధి చెప్పాలన్నారు. ప్రచారంలో ఎంపీ పీ బాలయ్య, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నారాయణ, నాయకులు లింగాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పిస్తాం..

ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి గాలి అనిల్‌కుమార్

కోహీర్, మే 3: జహీరాబాద్ నియోజక వర్గం లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే యువతకు ఉపాధి కల్పిస్తానని ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం కోహీర్ పట్టణంలోని 11బూత్ స్థాయి కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో జాబ్ మేళాలు నిర్వహిస్తానన్నారు. యువతకు ఉద్యోగావకాశాలను కల్పించేం దుకు తనవంతు కృషి చేస్తానని హామీని చ్చారు. ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ జడ్పీ టీసీ శాంతమ్మ, పట్టణ అధ్యక్షుడు ఇష్తికార్, బీఆర్ఎస్ నాయకులు కలీం, ఉమర్ అహ్మద్, గణేశ్‌రెడ్డి, సవూద్ పాల్గొన్నారు.

దొంగ హామీల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

కోహీర్, మే 3 : దొంగ హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఓటర్లకు పిలు పునిచ్చారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణం లోని హౌసింగ్ బోర్డు కాలనీలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు మద్దతు గా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రైతులను మోసిం దని వివరించారు. మహిళలకు ప్రతినెల రూ. 2500 ఇస్తామని చెప్పి వాళ్లను కూడా మోసం చేసిందన్నారు. 200 యూనిట్లు ఉచిత కరెం టు సబ్సిడీ కూడా అందరికీ వర్తించడం లేదని విమర్శించారు. జహీరాబాద్ ప్రాంత ప్రజల సమస్యల గళం పార్లమెంటులో వినబడాలం టే బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

బీజేపీ-కాంగ్రెస్‌లు బీఆర్ఎస్‌పై దాడి

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండు కలిసి బీఆర్ఎ స్‌పై దాడి చేస్తున్నాయని జహీరాబాద్ పార్ల మెంట్ ఎన్నికల సమన్వయ కర్త దేవీప్రసాద్ ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి ఎన్నికల్లో లాభపడాలని బీజేపీ చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద రోజుల్లో ఇచ్చి న మామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందింద న్నారు. ఎంపీగా గాలి అనిల్ కుమార్‌ను గెలి పిస్తే ఇక్కడి ప్రజల కోసం పార్లమెంటులో తన వాణిని గట్టిగా వినిపిస్తారన్నారు. కార్యక్ర మంలో 7వ వార్డు అధ్యక్షుడు వెంకట్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, పద్మజ, మొ హీయొద్దీన్, తంజీం, యాకూబ్, బండిమో హన్, నామ రవికిరణ్ గుప్తా, రాకేశ్, శివము దిరాజ్, బరూర్ దత్తాత్రి, విశ్వేశ్వర్, సాగ ర్, తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, నేతలు

మొగుడంపల్లి రోడ్ షోలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

మొగుడంపల్లిలో బీఆర్ఎస్ రోడ్ షో

కోహీర్, మే3: అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శుక్రవారం రాత్రి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కు మార్‌కు మద్దతుగా మొగుడంపల్లి మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహిం చారు. ఉద్యమకారుడైన గాలి అనిల్‌కు మార్‌ను గెలిపించాలని కోరారు. ఈ సంద ర్భంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అని ల్‌కుమార్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే కుటుంబ సభ్యుడి మాదిరిగా ఉంటాన న్నారు. జహీరాబాద్ ప్రాంత సమస్యలపై పార్లమెంటులో మాట్లాడుతానన్నారు. తన గెలుపు కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయా లని ఆయన కోరారు. ఈ సందర్భంగా మోతీమాతా ఆలయ సమీపంలో నుంచి రోడ్ షోను ప్రారంభించారు. బీఆర్ఎస్ శ్రేణుల జై కేసీఆర్...జై తెలంగాణ నినాదా లతో మార్మోగింది. అక్కడి నుంచి మొగు డంపల్లి వరకు రోడ్ షో కొనసాగింది. కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కర్త దేవీప్రసాద్, తట్టు నారాయణ, షేక్ ఫరీద్, విజయ్ కుమార్, నారాయణ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్‌పూర్, మే 3: ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. శుక్రవారం అమీన్‌పూర్ మున్సి పల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివా సంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, నాయకులతో ఎమ్మెల్యే సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న పార్టీ ప్రచార శైలిని అడిగి తెలుసుకున్నారు. బూత్ స్థాయి సమావేశాల ద్వారా కార్యకర్త లతో సమన్వయం చేసుకుంటూ.. ఉదయం సాయం త్రం ఇంటింటా ప్రచారం నిర్వహిం చాలని కోరారు. వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, మంజుల ప్రమోద్ రెడ్డి, కొల్లూరు చంద్ర కళ గోపాల్ , నవనీత జగదీశ్, బాయిని బాల మణి బాలరాజ్, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యూనూస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నల్ల రవీందర్ రెడ్డి, కాటా రాజు గౌడ్, తుమ్మల ప్రభాకర్‌రెడ్డి, కొల్లూరు యాద గిరి, దాస్ యాదవ్ సత్యనారాయణ గౌడ్, నల్ల మాధవరెడ్డి, మహేందర్ రెడ్డి, ఆంజనే యులు, టకూరి సురేందర్‌రెడ్డి, టకూరి మైపాల్ రెడ్డి, సత్యనారాయణ, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 3: ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం భార తీయ పౌరుడిగా ప్రతి ఒక్కరి కర్తవ్యమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి గుర్తు చేశారు. శుక్రవారం సంగారెడ్డి మున్సి పాలిటీ పరిధిలోని కింది బజార్, వార్డ్ నెంబ రు-3లోని పోలింగ్ స్టేషన్ 80 పరిధిలో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించి, స్లిప్పుల పంపిణీని పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ నాయకులతో ఓటరు స్లిప్పులు పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. ఎవరైనా నడవలేని స్థితిలో ఉన్న వ్యక్తులు సక్ష్యాం యాప్‌లో తమ పేరు, వివరాలు నమోదు చేస్తే వారిని అధికారులు పోలింగ్ స్టేషన్ వరకు రవాణా సౌకర్యం కల్పించి ఓటు వేయించే ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. హోమ్ ఓటింగ్ కోసం ఎంపిక చేసిన వ్యక్తులు ఇంటి వద్దనే ఉండి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి, సిబ్బం ది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం

పార్లమెంట్ సాధారణ ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో ఐదు పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఎన్నికల విధులు నిర్వ హించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను మే 3 నుంచి 8వ తేదీ వరకు వినియోగించుకోవ చ్చని సూచించారు. జిల్లాలోని ఐదు నియోజ కవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వ బాలికల జూని యర్ కళాశాల, పటాన్‌చెరు ఎంపీడీవో కార్యా లయం సమీపంలోని శ్రీశక్తి భవనం, జహీరా బాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అందోల్ ఆర్డీవో కార్యాలయం, నారాయణఖేడ్ ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు, ఫెసిలిటేషన్ సెంటర్లు, అదనపు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ స్పష్ట చేశారు.

ఓటరు స్లిప్పులను పరిశీలిస్తున్న కలెక్టర్

బాలసదనంలో వేసవి శిబిరం ప్రారంభం

మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి లలిత

సంగారెడ్డి కలెక్టరేట్, మే 3: మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని బాల సదనంలో శుక్రవారం వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా జిల్లా సంక్షేమ అధికారి లలిత మాట్లా డుతూ 54 మంది ఆడపిల్లలకు సమ్మర్ క్యాంప్ ప్రారంభించామని తెలిపారు. ఈ శిబిరంలో డ్యాన్స్, మ్యూజిక్, డ్రాయింగ్, యోగా, కరాటే, ఇండోర్ అవుట్ క్రీడలు మే 25 వరకు జరుగుతాయని వివరించారు. కార్యక్రమంలో డీసీపీవో రత్నం, సూపరిం టెండెంట్ విజయకుమారి, సీడబ్ల్యూసీ మెం బర్ వెంకటేశం, విష్ణుమూర్తి, లింగం, యాదగిరి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

బొల్లారం, మే 3 : బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తీలో నివసించే ఒడిశా వాసి రంజన్ గిరి (45) అనారో గ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అనంతరం వీవీఆర్ ఫౌండేషన్ తరపున అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అంద జేశారు. హార్టెక్స్ పరిశ్రమ యూ నియన్ సభ్యులు మరో రూ.5 వేలు అందజేశారు. స్థానికులు ధ ర్మేందర్, జితేందర్, దీపు, పరి శ్రమ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్టేజీ ఏర్పాటు

నిర్మితమైన పాఠశాల స్టేజీ

గుమ్మడిల, మే 3 : నానమ్మ,తాతయ్యల జ్ఞాపకార్థం మనువడు సర్కారు పాఠశా లలో స్టేజీని నిర్మించారు. మండలంలోని దోమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో విద్యార్థుల సౌకర్యార్థం అభిశెట్టి లక్ష్మయ్య చంద్రమతి రూ.3.90 లక్షలు సొంత నిధులతో స్టేజీని నిర్మించారు. దీనిని శుక్రవారం అందుబాటులోకి తీసుకువచ్చా రు. చేస్తున్న సేవా కార్యక్రమాలను గ్రామ స్తులు అభినందించారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్ చేస్తా

మద్దూరు(ధూళిమిట్ట), మే 3: లోక్‌సభ ఎన్నికలు ముగిసిన నెల రోజుల్లో చేర్యా లను రెవెన్యూ డివిజన్‌గా చేస్తామని మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మద్దూరులో జన గామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మీటింగ్‌కు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి ఆయన ముఖ్య అతి థిగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్సీ నాగ పురి రాజలింగం, జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేశం, పీఏ సీఎస్ మాజీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, మం డల ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకుడు ఖాజా ఆరీఫ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తాజ్‌మహ్మద్, గ్రామ శాఖ అధ్యక్షుడు శౌకత్ అలీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నట్టేట ముంచింది

జిన్నారం : సోలక్‌పల్లి రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్

గుమ్మడిదల/జిన్నారం, మే 3 : ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రజ లను నట్టేట ముంచిందని గోషామహాల్ ఎమ్మెల్యేరాజాసింగ్ కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తింది. శుక్రవారం మండల కేం ద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జిన్నారం, గడ్డపోతారం మీదుగా అన్నా రం, దోమడుగు, బొంతపల్లి, గుమ్మడిదల జాతీయ రహదారిపై ర్యాలీగా రోడ్‌షో నిర్వ హించింది. దీనికి ముఖ్యప్రచార నాయకు లుగా గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్, కరణం పండిత్, మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు హాజరై మాట్లా డారు. బీజేపీ మండల అధ్యక్షుడు గోవర్ధ న్‌రెడ్డి, నాయకులుప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డి, గిద్దేరాజు,రాఘవరెడ్డి, వెం కటేశ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

న్యాల్‌కల్, మే 3 : మండలంలోని గుంజొట్టిలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి ఓ యువకుడు శుక్రవారం మృతి చెం దినట్లు హద్నూర్ ఎస్సై రామానాయుడు తెలిపారు. వివరాల ప్రకారం.. స్థానిక గ్రామానికి చెందిన డోరె ప్రేమ్ (18) గురు వారం రాత్రి ఇంట్లో బల్బును మార్చేం దుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ప్రమాదవ శాత్తు కరెంట్ షాక్ తగిలి సృహ తప్పి కింద పడిపోయాడు. వెంటనే చికిత్స నిమిత్త కుటుంబ సభ్యులు బీదర్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి పాండు ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.